చెలాబండి 4 వ

భా) శ్రీ సాహిత్య దటాల

Slnc 746.

THE PRISONER OF CHILLON.

TRANSLATED INTO TELUGU VERSE

BY

Srishtu Jagannadhasastry.

First Grade Pleader, Rajahmundry.

శ్రీ శ్రిష్టు-జగన్నాథశాస్త్రి విరచితంబైన

చిలాన్ బంది అను భ్రాతృసౌహృదము.

Printad at

Mr: DAMARAJU SIVARAMAYYA'S

SRI TRIPURA SUNDARI PRESS.

Ellore.

Price 6 As. Exclusive of Postage.

1894.

THE PRISONER OF CHILLON.

TRANSLATED INTO TELUGU VERSE

BY

Srishtu Jagannadhasastry.

First Grade Pleader, Rajahmuudry.

శ్రీ శ్రేష్టు-జగన్నాథశాస్త్రి విరచితంబైన

చిలాఁబంది అనుభ్రాతృసౌహృదము.

Printad at

Mr: DAMARAJU SIVARAMAYYA'S

SRI TRIPURA SUNDARI PRESS.

Ellore.

Price 6 As. Exclusive of Postage.

1894.

PREFACE.

'Byron's Prisoner of Chillon' like Gray's Elegy, is one of the most popular pieces of the English Poetry ,and every University student is familiar with it. To cherish an idea of translating such a work into a vernacular, which is Telugu in this case, is therefore, an excusable ambition. Though it is not an easy task to trnslate into Telugu verse successfully, I have tried my best to render it as literally and as idiomatically as possible. To give the reader an oppertunity of comparing the translation with the original readily, I have given the number of each stanza in Roman figures and of the lines in ordinary figures in the body of the work. I have, however great defidence in publishing the work and any suggestions offered by the kind public will be thankfully eceived.

13th May 1894. S- JAGANNADHAM.

శుద్ధపత్రిక.

పుట. సంఖ్య.	పద్యము. సంఖ్య.	పాదము.	తప్పు.	ఒప్పు.
౫	౧౪	౧	డెమ	దేమ.
౮	౩౩	౩	సుల్లాసముల.	సుల్లాసమున.
...	౩౫	౧	వాఁచు	వాఁడు
...	౩౬	౪	సంతసంబురక	సంతసంబునక్
...	౩౮	౧	డడగి	నడగి
౯	౪౨	౧	జేరసాల	జెరసాల
౧౦	౫౨	౩	స్త్రి	స్రి
౧౨	౬౫	౧	ఎవఁడో	ఎవండో
౧౩	౬౭	౪	ఎండిపోయ	ఎండిపోమె
౧౯	౯౮	౪	కాడో	కాదో
౨౦	౧౦౨	౪	యండ	యుండ

శ్రీ ర స్తు.

చిలాన్‌బంది

అను, భారతసౌహృదము.

క॥ సిరికిరవగుసీమన్ గవి।
వరుఁడుమహా ఖ్యాతిపరుఁడు బైరననంగాఁ।
బరగునతఁడురచియించిన।
పరమాద్భుతకావ్యమాంధ్రభాషరచింతున్॥

వ॥ అవధరింపుఁడాకవివరుండు శతకృతికర్తగాఁ బ్రఖ్యాతినొందెనాకావ్యంబుల "చిలాన్‌బంది" అనునది సర్వరసోపేతంబై సకలజనానందకరంబై యిలసిల్లు నాకావ్య ప్రారంభంబున స్వేచ్ఛాభివర్ణనంబు నా చిలాన్‌బందిగ ప్రశంసయు నాతండుగావించె నెట్లన్న॥౨॥

శా॥ బంధానీకముగట్టఁజాలనిమనో। భాసిష్ఠనిత్యాత్మ! నీ।
ర్బంధంబేమియులేకఁ గ్రాలెదు "స్వతంత్రస్వేచ్ఛ"! కారానివే।
శాంధంబందుఁ బ్రకాశమందెదవునీ యావాసమచ్చోఁగనన్।
బంధాతీతహృదంతరంబగుటనిర్బంధిపవీబంధముల్॥౩॥

గీ॥ అట్టిదానినిబంధింపనలవిసైన।
చేమికలదువిచారింపనిలఁద్వదీయ।
గాఢనిశ్చలబద్ధనాగంబొకండు।
దక్క స్వేచ్ఛానుగామిస్వాతంత్ర్యమహిమ॥౪॥

మ॥ భవదాత్మప్రభువుల్ స్వతంత్రగరిమా! బద్ధాంఘ్రులై యార్ద్రమై।
పవలుంగాననిమిద్దెలో మెలగుచో బందీగృహాంధంబునన్।
భవదర్థంబగుహింసమేజయముగా భావంబునన్లోకమెం।
చవియద్దేశమునింపెవాయురయ పక్షశ్రేణినీకీర్తితోన్॥౫॥

సీ॥ పావనాలయమనీబందిగంబుచిలాన బలిపీఠమానీదుపాడు నేల।
బానివర్డనునొకఁపావనపురుషుండు బహువత్సరములందుబాధఁబడియె।
నడుగుల రాపిడినరుగునంఘ్రులచిహ్నమశ్మమయీస్థలినటఁబోలి।
దిగియంటునందాకతిరిగెనాతండట నసురెల్లనచ్చటనుడిపికొనుచు॥

గీ॥ అట్టిపదపద్మచిహ్నములణఁగిచెరఁగి।
పోకనిలుచుండు గాతనేఁ బెద్దునచటఁ।
గ్రుద్ధదుష్టాధిపాలకక్రూరకర్మ।
నీశునకుఁజూపిరవి మొరలిడుచునుంట॥౬॥

వ॥ ఇట్లొకవివరుండు దొలుత స్వేచ్ఛాభివర్ణనంబును గారాప్రశంసయు గావించి తొల్లి జర్మనీదేశంబున బానివర్డనువానిజనకుండు పూర్వమత పరిత్యాగంబును నూతనమతావలంబనంబును గావించిన నప్పటిపరిపాలకులది సహింపజాలకవానిషట్పుత్రసహితంబుగ నానాహింసలపాలుజేసిరి జనకునివధించిరి- యార్వురిభ్రాతలలొనొకఁని నగ్నింబడఁద్రోసిరి ఇద్దర రణాంగణంబునఁగూల్చిరి ముప్పురఁజిలానను ఘోరాకారకారాగృహంబున శృంఖలాబద్ధులం జేసివైచిరియాముప్పురిభ్రాతలలోనిద్దరాచెరసాలమృతినొంది యచ్చటనసమాధిగనిరి తక్కినయొక్కరుండు బానివర్డనువాడు ప్రాణావశిష్టుండై యెట్టకేలకువిడుదలంగాంచి యాతండాబందిగంబున ననుజద్వయ సహితంబుగఁ బడినపాట్లువివరించినట్లు బైరనుకవివరుండు చిత్రవిచిత్రకల్పనా చాతురీ మాధురీధురీణంబుగవిరచించిన "చిలాన్‌బంది" అనుభ్రాతృసౌహృదంబునకుఁగధాక్రమంబెట్టిదనిన॥

కథాప్రారంభము.

I ౧—౨౬

ఉ॥ నాతలతెల్లనయ్యెనయినన్మదుకుండనుగాను సేహతా।
ద్భుతతచేతకొందరకుఁ బెంపరియొక్కటరాత్రియందుచం।
ద్రాతపతుల్యమైపరగునంద్రుతదీయశిరోరుహంబుసం।
ఘాతమునాతెరంగదియుఁగాదువినన్గడునద్భుతంబగున్॥

గీ॥ వంగెనంగకములు పాటువలనఁగాదు।
జననమాదిగనేచెరసాలఁబడుట।
నటనికృష్టపువిశ్రాంతినందిత్రుప్ప।
పట్టినట్లుగనవిపాటవంబుదప్పె॥౨॥

గీ॥ జగతిలోపలవాయుప్రసారదార్క।
రశ్మిదర్శనముఖశుభవ్రాతమునకు।
భోగబాహ్యతనోచినపురుషులందు।
నొకఁడుఁగానుండువిధివిధియొసగెనాకు॥౩॥

వ॥ ఇట్టిశుభనిషేధంబులకుంగారణంబెట్టిదనిన॥౪॥

ఉ॥ లోకములోనరుండు మదలోభములం జరియించిదుష్కృతా।
స్తోకతఁ జేసిశిక్షబడి త్రోయఁబడుంజెరసాలఁగానినే।
నొకడుభక్తినాజనకుఁడొప్పనిపూనుమతావలంబనన్।
జేకొనిబందెసంకెలలఁ జిక్కివరించితిజావుధీరతన్॥౫॥

క॥ ఆజనకుఁడునూతనమత।
పూజావిధులోలఁదాల్చిపూనికెవానిన్।
భాజనమనివిడనేరక।
రాజిల్లెంగారతనసువురాలఁగమృతుఁడై॥౬॥

క॥ చీకటికారాగృహమున।
నాకతమునఁజేసియమ్మహాత్మునితనయుల్।

వీకరవాసము సేసిరి।
శోకమునకుం దండ్రి కీడు తోడరకయున్న॥౭॥

గీ॥ తొలుత నేడ్వురమిప్పుడు నిలచెనొకఁడు।
వారిలోపలయౌవనమారకుండ।
నార్వురఁడగిరి వార్ధక్యముఁదొకండు।
గడచె నాద్యంతమొకరీతి గడపికొనిరి॥౮॥

గీ॥ క్రొత్తసిద్ధాంతములకతికోపఘూర్ణ।
మానమానసులైనయగ్రజనులు।
వేద్కఁదొడరించుహింసకు వెనుకఁదియక।
నిలచియుండిరహంకారనిరతులగుచు॥౯॥

గీ॥ అగ్నినొకఁడిద్దరాహవభూమిలో।
రిపులు లేదటంచు రిత్తలాడు।
నీకుకొరకు జనకుఁడీల్గినగతిచచ్చి।
ప్రాణమిడిరి వారు భక్తికొరకు॥౧౦॥

క॥ కారాగృహమున ముష్వర।
మారయఁద్రోంగఁబడితిమటవారలలో।
డీరిరియిద్దరుదుర్దశ।
నీరీతిందుదకుఁ జిక్కితే నొకరుండన్॥౧౧॥

II ౨౭—౪౭

శా॥ ప్రాచీనోన్నతకుడ్యసంవృతగుహాభ్రాంతిప్రభూతాఢ్యమై।
యాచిల్లాన్ జెరసాలగ్రాలు నటమధ్యన్ గొప్పలై తెల్లనై।
తోఁచున్ స్తంభములేడు కోణములతోఁ దోరంబులై చూడ్కికిం।
దోచుం భానుకరంబొకండసదుమైధూమక్రియంబందినాన్॥౧౨॥

గీ॥ మండమైనట్టి కుడ్యంబు మధ్యమందు।
బీటువారినరంధ్రంబు వెంటదూరి।

మార్గ మేదినకిరణంబునునక కాంతి।
చేతఁగను వెలుగొందెనా చెరగృహంబు॥౧౩॥

క॥ మిగులఁ జేమ గల్గు మేదినిపై పాత్రికు।
లాడుతరణికిరణముచటనమరెఁ।
బర్ర భూమిమీఁదఁ బైనుండి పడియటఁ।
గ్రాలురిక్క వెలుఁగుకరణిఁ దోప॥౧౪॥

వ॥ మరియును॥౧౫॥

క॥ ఒక్కొక్క కూచమందున।
నొక్కొక్కటెయినుపకడియమందునుద్రుఢమై।
యొక్కొక్క కడియమందున।
నొక్కొక గొలుసినుపసుఁడును గరదాళిన్॥౧౬॥

క॥ ఆయినుము చేహాయాస్థిన్।
గోయుండినిపై పసుగులగ్రూరాకృతితో।
నాయినుపపండ్లులోదిగి।
నాయీయంగకములందునాటుకపోయెన్॥౧౭॥

గీ॥ గంట్లచేఁబడ్డమచ్చలీకాయమందు।
మాయకవినిల్చుక్రొత్తలై మదికిదోఁచు।
నీదినంబులుకిడఁజేరి యేగువరకు।
భారమైతోచెనవియవెప్పలకునిపుడు॥౧౮॥

ఉ॥ భారములయ్యెఁ బొద్దుపోవుటన్ బహు వత్సరముల్ గనుంగొనన్।
దూరము లైనపాడుకను వోయికనేదినముల్ గణింపగా।
నేరనువత్సరంబులవినేటికినిన్ని గతించెనంచునే।
నారసిచెప్పనీర్ఘ గణనావళివిస్మృతినొందిపోయినన్॥౧౯॥

గీ॥ లెక్కమరచితినాతమ్ముఁడొక్కఁడుండి।
కుందిమృతినొందిభూమిణేఁకూలినపుడు।
బ్రతికిజీవచ్ఛవంబనవానిప్రక్క।
కదలనేరకపడియున్నకాలమందు॥౨౦

చిలాన్‌బందిఅనుభ్రాతృసౌహార్దం.

III ౨౧——౨౬

క॥ ఒకొక్కస్తంభమునమము।
నొక్కొక్కనిశ్శృంఖలములనొగిగట్టిరరుల్।
లెక్కకుమువ్వురముండియు।
నొక్కకరము వేరు వెరనుంటుమియచటన్॥ ౨౧॥

గీ॥ ఒక్కయెడనైనఁ గదలంగనోపలేము।
కడగియన్యోన్యవదనముల్ గానలేము।
మమ్ముగ్రొత్తఁగఁజూపునామసకకాంతి।
యచటలేకున్నవై వర్ణ్యమందియుయున॥ ౨౨।

గీ॥ ఇట్లుకలసియుమరియుఁబ్రత్యేకముగను।
హస్తములఁగట్టుపడిహృదయములఁగలసి।
యేకమైయటమెలగెదునేముపుడమిఁ।
బంచభూతాప్తికిని బేదవడితిమకట॥ ౨౩॥

ఉ॥ ఆదరనైననొండొరుల యార్తనినాదములాలకించియు।
శ్శాదరవాక్కులాడి యుతిహాసముఁజూపిపురాణవీరగా।
నోదయముల్ఘటించి మరియొండొరుచిత్తములుల్లసిల్లఁగా।
సాదరఁమొప్పఁజేతుమదియాత్మవిషాదముఁగొంతవాపఁగన్॥ ౨౪॥

గీ॥ అదియుగూడనిరుత్సాహమయ్యెఁదుదకు।
స్వాగళధ్వనీరసంబైగతించె।
మున్నువలెఁగాకగద్గదమునువహించె।
ననుచుఁదెలిపెనుజెరప్రతిధ్వనులయులివు॥ ౨౫॥

క॥ అనినదంబశ్రావ్యం।
బైనామదిఁదోచెనూహయగునోయేమో।
మానైసర్గికనదముఁగ।
నానిననముదోచదయ్యెనాత్మకునాకున్॥ ౨౬॥

IV ౬౯—౯౧

గీ॥ నేను బెద్దను ముగ్వురిలోనఁ గాన।
వారి నోదార్చి యుత్సాహపరులఁ జేయ।
వలసినది నేన యోపిన వరకు నట్లు।
చేసితిని వారుఁ దమ వంతుఁ జేసినారు॥ ౨౭॥

క॥ కడవాని నాదిజనకుఁడు।
గడుఁ బ్రేమ గౌరవించు గను బామలచ్చం।
బడినట్లు తల్లి వాతఁడు।
వడసి గగన నీల దృష్టిఁ బడసిన కతనన్॥ ౨౮॥

గీ॥ వానిఁ గూర్చి చికటకటఁ బడితి నాత్మ।
నట్టి విహగంబు దురవస్థ నట్టి గూట।
నుంటఁ గనుగొంట నెటువంటి యుపలమనము।
గరిగి నిజముఁ గఁ గటకటఁ గనక యున్న॥ ౨౯॥

గీ॥ గరుడపోతంబు స్వేచ్ఛమై తిరుగునాడు।
పొడుచు రవిఁ గాంచి యాహ్లాదమును వహించు।
కరణి నేమును స్వేచ్ఛమై కాళ్లునాడు।
పవలు గనుగొన్న రమ్యమై పరగె నాకు॥ ౩౦॥

క॥ ఆపవలు వలె నేరమ్యం।
బై పరగెను నాదు చిన్ని యనుజుండరయ।
న్నాపవలు వసానముఁ గన।
నోపదు వేసంగి యంతయుడిగినదనుకన్॥ ౩౧॥

క॥ ధ్రువగత రవి క్రుంకడు వే।
సవి యంతమునందు వరకు శ్రాంతింపని దీ।
ర్ఘ వికాసపు వేసవియగు।
ధవళ హిమాంబర దినేశ తనుజాతం బై॥ ౩౨॥

గీ॥ కానవాతండు నిర్మలమానసుండు।

చిలాన్‌బందిఅనుభ్రాతృసౌహార్దం.

కాంతివంతుండు నైసర్గికమున నెప్డు।
మిగుల నుల్లాసములనుండువాఁడు గపులేడు।
కంటనీరన్న దెఱుఁగఁడే కారణమున॥ ౩౬॥

ఉ॥ ఆతని గంటనశ్రువు లొకప్పుడుఁ గల్గవుఁ గల్గె నేని సం।
జాతదయార్ద్రచిత్తమున సంభ్రమమొందుచు నాప్తు నాపదా।
వ్రాతమునం గనుంగొని నివారణ దోషమినప్పు డశ్రుసం।
జాతఝరీప్రవాహముల చాడ్పున సాగు నిపాత్తినోర్వమిన్॥ ౩౭॥

V ౯౨—౧౦౭

గీ॥ మరియు రెండవవాఁడు నిర్మలమనస్కుఁ।
డయ్యుఁ దనజాతివారితో నసినెదుర్వఁ।
దగినవాఁడుగ నిర్మించె ధాతవాని।
సంగరంబుల నాతని సాటిలేఁడు॥ ౩౮॥

ఉ॥ కాయపటుత్వశౌర్యములు గల్గి [illegible] లో।
సీయిలఁ గల్గు శూరజను లెల్ల సుఁ [illegible]।
మాయఁ గఁగూల్చు నొక్కరుఁడు మానుష [illegible]।
పాయక నిల్చి కట్టుదుట బాణములిచ్చును సంపెనంబులన్॥ ౩౯॥

గీ॥ అట్టిశూరుండు వానికి నకట యినుప।
గొలుసులను గట్టుపడి యుంటకుం దుచుట।
యతనిప్రకృతికిఁ దగినట్టి యనువుగాదు।
శృంఖలధ్వని చేదృతి చెడెనతండు॥ ౪౦॥

గీ॥ అతని సారంబులో లోనడడగి పోవఁ।
గన్నులారంగ గటకటా కన్న కతన।
నిజముగా నాదినీరీతి నీకసించె।
నే మొయనుచును బుద్ధి నూహించినాఁడ॥ ౪౧॥

గీ॥ ఐనమాప్రియమైన గృహాంగణమున।
బుట్టి పెరిగినవారిలోఁ బోకనిలచి।

యున్నవారికిఁబ్రోత్సాహముప్పతిల్ల।
లేనిప్రోత్సాహమేనుగల్పించుకొంటి॥ ౩౯॥

గీ॥ అతడుకొండలలోవేటలాడువాఁడు।
అటకునిర్రినివృకమువెంటాడినాడు।
వానికీచెరదుస్తరవార్ధియయ్యెఁ।
గాలిసంకెలకడఁగొట్టుకష్టమయ్యె॥ ౪౦॥

VI ౧౦౭—౧౨౫

వ॥ ఇట్టిసకలసద్గుణసంపన్నులయిన నాయనుజులతో నన్నుం బంధించినచిలాన్‌బందెగంబు శెరంగట్టిరనిన॥ ౪౧॥

గీ॥ ఆచిలాన్ జేరసాలకుడ్యములనంటి।
లెమను నామంబుఁబ్రఖ్యాతినమరఁగన్న।
యొక్కరమ్యసరోవరమొప్పుచుండు।
వేయియడుగులయెత్తునవీచులలర॥ ౪౨॥

గీ॥ దానివారాసికూడియేతాఁపునందుఁ।
బారుచుండునాయదనూరుపదులయడుగు।
లెత్తుగానుండుమాపైనినిచటమేము।
మెలఁగుచీకటివిలువంకముద్దైకలదు॥ ౪౩॥

గీ॥ ఆచిలాన్ జెరహేసకసి తొట్టాలకంబు।
నుండికొలచినకొలచేతనొప్పుచుండె।
వేయియడుగులుగలలోతునవీచిచుట్టు।
తిరిగిసేవించునట్టులాబురుజుదోఁచె॥ ౪౪॥

క॥ గోడయుఁబ్రకరతరంగము।
జోడైచరకవనానర్బిఁజోద్యాస్పదమై।
చూడఁదటాకముక్రిఁగడఁ।
బూడనిజీవత్వమాధిపోలికెనుండెన్॥ ౪౫॥

గీ॥ అనిలవేగోపహతినిర్మలాంబరమున।
హిమతుషారంబుచలివేళ నెగసియాడఁ।
గలుఁగుగొనగొనరొద రేపవలుచెలంగి।
తలలపై మ్రోగనెడలేనియులివువింటి॥౪౬॥

గీ॥ మీదఁబడఁగంటిఁగడ్డీలమించివచ్చి।
యపుడుచెరసాలయశ్మమెయుల్లలాడె।
నూపుదగిలియుఁజలియింపకుంటిమదిని।
శ్రమవిమోచకమ్మృతిసంతసంబునీదె॥

VII ౧౭౬—౧౮౩

వ॥ ఇంకనాపెద్దతమ్మునిపాటువివరించెద॥౪౭॥

గీ॥ నాదుపెదతమ్ముఁడుకృశించినాడటంటి।
వానిఘనధైర్యమెల్లనుబాసెనంటి।
భోజనపదార్థములసహ్యబుద్ధిగొల్ప।
మానివేసెనుభుజియింపవానినతఁడు॥౪౯।

గీ॥ భోజనముఁజేయనదిమేముమునకకూడు।
కూరయనిగాదుమృగయులకూడుఁగుడువ।
మాకునలవాటుగలదభిమానమేల।
వానివిషయంబుమాకేమివాంఛలేదు॥౫౦॥

గీ॥ కొండమేకఁబితికకుతుకముతోఁద్రావు।
పాలబదులుపరిఘపంకయుక్త।
మైనజలముమాకునానంగఁగలిగెఁబో।
యచటనున్నకాలమందునకట॥౫౧॥

ఉ॥ మాకటనిద్దరొట్టెయొకమానవుఁడీయిలనన్యమానవా।
నీకముగొడ్లకైవడినిశీతినయోమయకందరంబునన్।
గాకబిగింపఁగాఁదొడఁగుకాలమునుండెసహస్రవత్సరా।
నేకనిబద్ధశృంఖలజసేతుణవారిమునింగెఁబోకనన్॥౫౨॥

గీ॥ కానియువి యేమిటికివానికేనిమాకు।
నైననాతనిహృదయంబునంగకములు।
నెండికృశియింపనివి గావు హేతుకములు।
అతనివైఖరియొకవిధమై చెలంగు॥౫౩॥

క॥ గిరినిలువుసానుతలముల।
కరిగియదేచ్ఛావిహారమటసల్పుటకై।
యరికట్టుగల్గె నేనియు।
సరిపడదాతనికిరాజసదనమునిలువన్॥౫౪॥

గీ॥ తడవిఁకేటికినిజముసుదాచనేల।
వాఁడుమృతినొందె నేమందువానిపాట
కన్నులారంగఁజూచియుఁగడఁగిశిరసు।
వాలిపడకుండఁబట్టికోఁచాలనైతి॥ ౫౫॥

ఉ॥ కాలముతీరిచచ్చు చెలికానికరంబును నాకరంబునన్।
జాలఁగనైతెఁబట్టికొనఁజచ్చినపిమ్మటనైనబంధముల్।
కాలివిరెండుగావిరగఁగట్టిగనేకొరకంబ్రయత్నముం।
జాలఁగఁజేసినప్పటికిసాగకపోయెవృధాశ్రమంబుగన్॥౫౬॥

ఉ॥ ఆతఁడుచచ్చికూలిపడెనప్పుడుబంధవిమోచనంబుగా।
నాతనిమాగుహాంతరమునందచెమర్చెదుమట్టినిట్టటుల్।
జేతులఁద్రవ్వితీసియొకచెంతనుమిట్టసమాధిగట్టిలోఁ।
బాతిరిపూడ్చిపెట్టిరిశవంబున్నునిర్దయులైనశాత్రవుల్॥ ౫౭॥

క॥ వారిజమిత్రునిరశ్ములు।
పారెడునొకచోటశవముపాతుండనుచున్।
వారలఁగానుకగానేఁ।
గోరితినాకోరికెఁచనియెఁగొరమాలినదై। ౫౮॥

గీ॥ జన్మమాదిగస్వేచ్ఛానుసారముప్ప।
వెలయుమానవుఁజచ్చినపిదపనైనఁ।
బాడుబందెగమునసిట్లుపాతఁజనద।

టంచుఁదలపోసితినోకింత నాత్మనపుడు||౫౯||

వ|| అయిననదివ్యర్థంబైనతలంపయ్యె||౬౦||

గీ|| వేడుకొనినను నాకోర్కె విఫలమయ్యె।
నట్లుకోరకయుండుటెయర్హమగును।
వాఁడునిర్ధయులైనవిప్రపరిహసించి।
పాతిపెట్టిరియచటనేవానినకట||౬౧||

క|| మేమంతవిశేషముగాఁ।
గామముతోఁబోకమున్నగౌరవమొప్పన్।
ప్రేమించినజీవునిపై।
నీమట్టినశాద్వలంబునిడిరిచదరుగన్||౬౨||

గీ|| వానివిడఁగొట్టుశృంఖలవ్రాతమరయఁ।
బాతిపెట్టినశవముపైఁబడియుటుండె।
నరయనదిదానిపైగోరియనఁగఁబరగె।
ఘోరహత్యార్హమైనట్టిగురుతనంగ||౬౩||

VIII ౧౬౪—౨౩౦

వ|| ఇట్లునాపెద్దతమ్ముండు మృతినొందితీరెనింక నాచిన్నతమ్ముని వి
ధంబు వినుపించెదవినుఁడు||౬౪||

పంచపాదిసీసము|| ఎవ్వాఁడుమావారి కెల్లరక్షకుఁడై యెవ్రుడుపుష్పము
రీతినింపొసంగె। నెవ్వఁడుజన్మంబునెత్తినదాదిగాఁ గడుసబ్బురం
బునఁగాంచినాఁడో। యెవ్వఁడుమాతల్లి యింపైనవదనారవింద
మచ్చుపడంగవెలసినాఁడో। యెవఁడువంశమువారి కెల్లనుగడుసా
రిమైప్రేమకాస్పదమయినవాఁడో। యెవఁడుమతార్థక్షైఁయొల్గిన
తండ్రికి నధికతమంబైనయభిమతంబో||

గీ|| నాపరామరికకుఁదుదినరుఁడెవఁడో।
బంధమోక్షముఁగనిసుఖప్రాప్తినెవ్వఁ।

గోరుచుంటినాయాతఁడీకుఱ్ఱవాఁడు||౧౪||

క|| నైసర్గికంబౌలేకను|
రోసముపుట్టించినట్టిప్రోత్సాహముచేఁ|
బూనికొనితాల్చుధైర్యము|
భాసిల్లెన్వానిమదినివాడకయింకన్||౧౫||

గీ|| ఆతఁడరయగిరీంద్రధైర్యాన్వితుండు|
యట్టివాఁడునుమదిహతుఁడైకృశించి|
దినదినంబునుగాఢపైఁదెవులుదవిలి|
యెండుసస్యంబుకైవడినెండిపోయె||౧౬||

గీ|| అకట! దైవమ! ఘోరంపుటడవితోడర|
కున్నజీవాత్మపక్షములోనఁదాల్చి|
యెట్టియాకృతినేగతినేనిఁబొంది|
చూచుచుండంగనెగరిపోఁజొచ్చెఁగనఁగ||౧౭||

సీ|| ఘోరాహవంబునఁగూలిరక్తములొల్క నెగచిపోనదిగంటి నీక్ష
ణముల| నుద్రిక్తకల్లోలముత్తుంగమై పొంగి పొరిగడునంబుధివీచి
దొడరి| యల్లాలాడించుచోనటఁ జచ్చిపోద్దానిఁ గన్నులారంగనేఁ
గంటిమరియు| జాడ్యపీడితుఁడైపిశాచకృతివహించు భయచిత్త
విభ్రమపాపిఁగంటి||౧౮||

గీ|| నైననవియెల్లచిత్తభయానకంబు|
లిదియొయెటువంటిభ్రమమిశ్రమేమిలేవి|
శుద్ధకష్టంబుదుఃఖంబుచూడఁజూడఁ|
జాగుగానైనఁజావునిశ్చయముకొనుట||౧౯||

క|| అకటాటవాడెనుదేహం|
ఎక్కడినెమ్మదియొమరియునెక్కడిశాంతం|
ఎక్కడిమానముతాలిమి|
యెక్కడిదోకలిగెఁజిక్కుటింపైతోచెన్||౨౦||

గీ|| వెతలఁజెందియుబాష్పములీఁదువకున|

మిగులదయయును నెనరునుమీరునట్టి।
హృదయమువఁదానుబోయినపిదపనుందు।
వాగిక్లై పొంజెవలవనివంతయతఁడు॥ ౭౧॥

। ఇట్టిదుర్దశనున్న నెవ్వానిచెక్కిళ్ళ కెంజాయగోరికిఁగేఁటియయ్యె। నిద్దంపుచెక్కిలినిగనిగల్నిరసించె నింద్రాయుధస్ఫూర్తియేపుతరిగి। మెల్ల మెల్లఁగబోవుమెలపునఁదళతళ మించులకనుకాంతిమించితొడరి। వెలిగించెఁజెరసాలవిస్మయంబుఁగనట్టిమానిసిసణుగులమాటయొకటి॥

గీ॥ లైనబలుకఁడునిట్టూర్పునైననిడడు।
కనియునిట్టియకాలసంఘటనతనకుఁ।
గలిగిననునూత్నవిశ్వాసబలముచేత।
సహనమునవోర్చెనెట్టికష్టములనైన। ౭౨॥

గీ॥ మంచిదినములుకలవన్నమాటకొంత।
యడఁగునాయాసనిలిపెడునాసకొంత।
పలుకునాతఁడుగొణిగెడుపలుకుతోఁడ।
మౌనమగ్నుఁడనైనేనుబ్రమానుపడఁగ॥ ౭౩॥

గీ॥ అందరునునష్టమైపోయిరకట! యీతఁ।
డొక్కఁడున్నాఁడుగదయనియూహతోఁడఁ।
దనరవీఁడునుజివరకుఁదక్కఁడాయె।
సనెదుతుదిచింతయెక్కుడైయాత్మఁగలచె॥ ౭౪॥

గీ॥ దుర్బలంబౌటమిక్కిలితూలుప్రకృతి।
సడలివెడలెఁడునిట్టూర్పుసన్నమయ్యె।
నంతకంతకుదీర్ఘమైయడఁగిపోయె।
వెడవెడఁగఁదోచెనాయదిమెడపదడప॥ ౭౫॥

॥ వీనులొడ్డితిఁగానివిందునేమోయని వినజాలనైతినినినదమేమి। భయవిహ్వలతజేతబలువరించితిగానిపలుమారుపిలచివబలుకఁడాయె। నిస్పృహయనుమాటనేనెరింగితిగానిభ్రాంతిపాశముబుద్ధివదలదాయె బలచితిఁబలికిననులివ్వువిన్నట్టుల వీనులఁబడెఁగానివిభ్రమంబె॥

గీ॥ గొప్పలంఘనముననాఁడుగొలుసుఁద్రెంచి।
కొనిరయోద్ధతిఁజనితినాతనిసమీప।
మునకునైననుఫలమేమిమున్నెకాలుఁ।
డసవుఁగొనిపోయెనిఁకనటనాతఁడేడి॥౭౬॥

గీ॥ అక్కటా! వానిఁగనుఁగొననైతినేచట।
నేనొకఁడనుంటిఁజీకటినెలవునందు।
నేనొకండనఁబ్రతికితినేనొకండఁ।
బాడుచెరతడిశ్వసనంబుఁబడయుచుంటి॥౭౭॥

సీ॥ ఆంతరించుమదన్వయావనిజమునుండిపడకుండనన్నాగుతోడి మెయి
తఁడు। ఆద్యంతరహితమైయలరుననంతకా లాత్మమునకునాకునడ్డ
గట్టు। ప్రియతమంబునుజివరికిఁజిక్కినిలచిన యొక్కటేమైనయా
యుక్కుకొలికి। తెగియూడిపడిపోయెవగవంగఁబ్రాణాంతకంబై
నయిట్టితానంబునందు॥

గీ॥ నాసహోదరులిద్దరునష్టమైరి।
యొకఁడిలాగర్భమందుననొకఁడుపైని।
యసువులిడిపడియుండిరియనదలగుచుఁ।
గాలధర్మంబునెవ్వారుగడపఁగలరు॥౭౮॥

గీ॥ కదలకున్నట్టియాతనికరమునాదు।
కరముచేఁబట్టిచూచితికటకటా! యిఁ।
కేమియున్నదిచలిముద్దయెంచిచూడ।
నట్టిచలిముద్దనాకరంబయ్యెనపుడు॥౭౯॥

సీ॥ కదలంగనటునిటుఁగదలయత్నముసేయఁ గాయంబునబలంబుగలు
గఁదాయె। నింకసజీవుఁడనేయనిమాత్రంబుబుద్ధిలోనొకయూహ
పుట్టెఁగనఁగ। నీప్సితార్థములిఁకనెన్నటికినిగల్గ వనునిశ్చయముమ
దికైనయప్పు। డిట్టివెర్రితలంపువేయందుబుట్టును జావకుండితినేల
చావలేదో॥

గీ॥ తెలియజాలనునాకునీయులనుబ్రతుక।

నాశలేమియులేవిఁకనాత్మయందు।
గలదువిశ్వాసమొక్కటెయిలనునాకుఁ।
గానియదిచావనీదుస్వఘాతవిధిని॥౧౦॥
గీ॥ తత్క్షణంబుననేజడత్వంబుగంటి।
నప్పడేమైతినోగానియిప్పటికిని।
దెలియఁజాలనుగాలియువెలుఁగుదోలుత।
నణఁగెఁజీకటిసహితమునణఁగెఁబిదప॥౧౧॥

IX ౨౩౦—౨౫౦.

గీ॥ చిత్తవృత్తినశించెనుజేష్టదక్క।
నింద్రియజ్ఞానమంతయునిమ్మదప్పె।
శూన్యమయ్యెనుసర్వంబుఁజూడనచటి।
రాలలోపలనేనొక్కరాయినైతి॥౧౨॥
గీ॥ మంచుముంచినపొదలేనిమలలమాడ్కి।
జ్ఞానమజ్ఞానమును రెండు గానకుంటి।
సర్వమత్తరిశూన్యమైశైత్యమయ్యె।
మరివివర్ణముఁగాఁదోచెమానసమున॥౧౩॥
సీ॥ కనుఁగొననదినిశ కాదదిపవలును గాదుభారముగైనకన్నులకును।
భారమైతోచెదు కారాలయములోనికనువావుచూపునుగాదుచూ
డ। నావరణమాక్రమింగునాకాశశూన్యంబు స్థానంబునెరుగనిస్థావ
రంబు। లేవునక్షత్రముల్ లేదుధారుణితరిలేదువర్ణంబులులేవులేవు॥
గీ॥ లేదుపరివర్తనములేదులేదుమేలు।
లేదుకీడువిచారించిచూడఁబూడ।
మానమునుమృతిజీవానుమానకుంభ।
కంబునిశ్చలభావంబుఁగలిగియుండె॥౧౪॥
గీ॥ గాఢనిశ్చలజాడ్యసాగరమునందు।
రూపమడఁగియపారమైచూపుమాసి।
ముగ్ధతనుదాల్చినిశ్చలతనువహించి।

యున్నయట్లవ్యేనేనప్పుడున్నరీతి॥౮౫॥

X ౨౫౦—౨౯౯

వ॥ ఇట్లునిశ్చలంబునజడభావంబుఁదాల్చి సర్వజ్ఞానశూన్యంబుననుండఁగొంతసేపటికి॥౮౬॥

క॥ కలకలరవములఁబలుకులు।
చిలుకుచువ్యథఁజెందునాదుచిత్తంబునకున్।
వెలుఁగిడువిధమునఁదెలివిడు।
పులుగొకటివచ్చెగానములువిలసిల్లన్॥౮౭॥

గీ॥ గానమప్పుడువిరసుంచెఁగాత్రిలెమరల।
వీనులెన్నడునటువంటివింతమధుర।
గానమాలించియెరుగవుగానఁగనులు।
హర్షవిస్మయములఁగృతజ్ఞాంచితముగ॥౮౮॥

క॥ విప్పుకొనిపారఁజూచితి।
నప్పుడుపాడగానఁజాలనైతినిధరలో।
ముప్పునకుఁబాలుపడికడుఁ।
దిప్పలుబడియుంటినినిమిడింగుతుకమున్॥౮౯॥

గీ॥ మెల్లమెల్లఁగఁగ్రమమునసుల్లసిల్లెఁ।
దొంటిగతినిమదింద్రియస్తోమమరయఁ।
జూడఁగలిగితిఁజెరసాలచుట్టునున్న।
గోడలనునేలమున్పట్టిజాడనప్పుడు॥౯౦॥

గీ॥ గోడలోనున్నరంధ్రంబుగూడదూరి।
మిణుకుమిణుకనివెలిగెడుమిత్రురశ్మి।
నచటఁగంటినిమున్నటియట్లపాకెఁ।
బులుగునుంగంటినారంధ్రమునఁజొరంగ॥౯౧॥

శా॥ఆరంధ్రంబునదూరివచ్చిహృదయాహ్లాదంబుగామచ్చికన్।
జేరన్వచ్చెనుపక్షిరాజమటనుంజేయూఁకకున్లోనుగాఁ।

గారామందిరమందుఁజెట్టుపయినంగారాబుతోఁదొల్లిసం।
చారంబందినరీతిఁగ్రుమ్మరెమహా సంతోషమొప్పారగన్||౧౨||

క|| నీలచ్ఛదములరమ్యాం।
బైలీలఁజరించునావిహంగముమదికిన్।
గేలియొనర్చుచుగీతా।
జాలామృగానంబుసేసెస్వరయుక్తముగన్||౧౩||

శా||ఆసంగీతమువీనుదోయికొసగెన్హర్షంబువేసుద్దులన్।
భాసిల్లంబ్రకటించెనాకొరకచెప్పందల్చెనోయేమొకో।
యీసాదృశ్యముఁగల్గుపక్షినిలమున్వీక్షింపఁగాలేదికే।
వాసంబందునఁగాననంచుమదిలోఁబల్మారునేఁదల్చితిన్||౧౪||

గీ|| అదియునావలెసహవాసినాత్మఁగోరి।
వెతకుచున్నట్లుతోఁచెనామతికిగాని।
నేనుబడ్డట్టికష్టార్ధమైనఁగాని।
పొందకుండుటనిక్షమాపులుగురేడు||౧౫||

క|| ననునిలపైఁబ్రేమించెడు।
జనులెవ్వరులేరటన్నసౌహృదభావం।
బుననను బ్రేమించుటకై।
చనుదెంచెంబోలుఁబక్షిచంద్రంబటకున్||౧౬||

సీ|| ఆచెరచివరఁదానల్లనఁగూర్చుండె నుత్సాహమిచ్చెడునుచితగాన।
ములుపాడిచరియించె ముందటిస్తంభనజడభావములుమాన్పికడ
కుఁదెచ్చెఁ। బంచేంద్రియజ్ఞానపరిమఁగ్రమ్మరఁ గూర్చితలపోతబుద్ధి
కిఁగలుఁగఁజేసె। దానినివిడచిరోతప్పించుకొనిపంజరమునుండినా
పంజరమునవ్రాల||

గీ|| వచ్చెనోగానియెరుఁగనువాస్తవంబు।
చెరవిధంబెల్లబాగుగఁజిత్తమునకుఁ।
దెలిసియుండుటనీకదివలదటంచు।
బుద్ధిఁగోరెదనించుమలపులుగురేడ||౧౭||

సీ॥ అదిచూడదివినుండియాకాశపథమునఁబక్షివేషముదాల్చివచ్చినట్టి
అలపరామర్శకుఁడనిమదిభావింతుఁ గడచన్నమద్భ్రాతకరుణన
న్నుఁజూడంగదిగివచ్చినాడేమొయనికొన్నిమారులుదలచితి మన
మునందు। దుఃఖంబుహర్షంబుఁదోఁచునుఁదోడుగ నామాటమదికె
క్కినప్పుడెల్ల॥

గీ॥ దేవత్వమియింపుమామాటతెలియకంటి।
బారిపోయెనుఁదుదకునాపక్షియప్డు।
మర్త్యఖగమనిదృఢముఁగమదికిఁదట్టె।
కాదొవిడనాడిచనునెయాకరణిమరల॥౯౮॥

గీ॥ నన్నురెండవపరియిట్లువిన్నుఁజేసి।
మరలనొంటరిగాఁజేసిమరలఁడఁతడు।
పాడెపైబెట్టినట్టిశవంబనంగ।
నొక్కఁడనయుంటినక్కడనుక్కడకీ॥౯౯॥

సీ॥ ఒంటరినేనుంటిమింటిపైఁగనుపించు విడియొంటిమేఘంబు విధము
దోప। రవిప్రకాశింపంగదివియెల్లనిర్మలమై చెలంగఁగనొక్క
యుంబువాహ। మఁటుఁదోపనారయనాకాశదేవత మొగముచి
ట్లించుకన్బొమలమోడ్పు। గానెంతుఁగాదొ! యాకాశంబునీల
మైవిలసిల్లనవనిహర్షాప్తిఁబోదల॥

గీ॥ కార్యమేమియులేకుండకారుమబ్బు।
విడిదియొకటిచ్చటవెలయుటకును।
గతమొకింతయునైననుగానరాదు।
కొంతతరియిటుచననొకవింతగలిగె॥౧౦౦॥

XI ౩౦౦—౩౦౨

గీ॥ నాయవస్థకుబరివర్తనంబుగొంత।
గలిగెఁజెరపాలకులుజాలిఁగనిరినన్ను।
నందులకతంబునెరుఁగవారైతెపరులు।

కష్టములకోర్చునభ్యస్తకఠినమతులై॥౧౦౧॥

గీ॥ ఐననన్నుదయార్ద్రులైయాదరించి।
నాదుసంకెలవిడఁగొట్టినారువిడ్డ।
గొలుసునూడిన మేకులుకుతలమందు।
నచటఁబడియుండనందునరాఁడఁగలిగె॥౧౦౨॥

క॥ కందరముఁబోలునాచెర।
బందంబులులేకనాల్గుప్రక్కలనడుమన్।
సందులఁదిరిగితిదృష్టిం।
జెందినయంధుండుబోలెఁజిత్తంబలరన్॥౧౦౩॥

సీ। అంగలుచాచుచునదియెల్లతిరుగుచెవిడుదలగాఁగొంటివిస్మయము
గ। నొకప్రక్కనుండి యొండొకప్రక్కప్రక్కకుఁ బైకిఁగ్రిందికినే
నుబ్రాకుచుందు। నప్పుడడ్డంబుగనంతటఁ దిరుగుదు స్తంభాల చు
ట్టునసంచరింతు। స్తంభమొక్కొక్కటి సరిపిఁజుట్టుచుబోయి తిరి
గిచేరుదుబయుల్దేరుచోట॥౧౦౪॥

గీ॥ మరియుఁదిరుగుచుననుజసమాధియుగము।
మట్టిచెక్కైననలేకుండవట్టిదుంట।
దానిపైకాలుబడనీకతడవితడవి।
కడగితప్పించితిరిగితిఁగతేమువినుడు॥

గీ॥ కదుఁబరాకుననాకాలుపడనప్రాంత।
మానుగదవారిభూశయ్యలనుతలంపు।
లవుడుగలిగించునెగడొజునవిశగముగ।
నంధమయుమయిభ్రమనొందునాత్మవిరిగి॥౧౦౫।

XII ౩౧౮—౩౩౧.

గీ॥ గోడలోపలమెట్లుగాఁగొంతత్రవ్వి।
యొక్కనాధారమొక్కటిసేరుపరచి।
కొంటియద్దానఁదప్పించుకోనఁదలంచి।

కాదునాకట్టియభిలాషగలను లేదు॥౧౦౬॥

క॥ మానవునాకారంబుల।
పూనిననుఁ బ్రేమఁగాంచుపురుషులుచనియీ।
తానమునఁబూడ్పఁబడరవి।
గానఁబలాయనముఁజేయఁగాఁగన్నైతిఁ॥౧౦౭॥

సీ॥ ఇంక నాకేమున్నదీర్ఘ గాతలమెల్ల నధికవి స్తీర్ణ కారాలయంబు।
తనయులెవ్వరు లేరుతల్లిదండ్రులు లేరు చుట్టపక్కంబులుఁ జూడ లేరు
దుర్దశఁబాల్పడఁదో డెవ్వరును లేరుమదినదితలఁచిసమ్మోదముఁగంటి।
మదివారిఁదలపోయమతిచెడియున్నాద దశనొందుచుందుదుఁదప్ప
కుండ॥

గీ॥ గట్టికడ్డీలుగలసోర్ణ గండ్లదనుక।
పైకినెగఁబ్రాకియున్నతపర్వతముల।
గన్నులకువిందొనర్పఁగఁగరువుదీరఁ।
జూఁడగోరితివేడ్కమైఁజోద్యముఁగను॥౧౦౮॥

XIII ౩౩౨—౩౬౫.

సీ॥ అవినేనుగనుఁగొంటినివితొంటరీతి నేకనుపించెమార్పేమిగానరాక।
నాశరీరముమారినలిగినవిధమున నవిపరివర్తనమందవాయె। వేవే
లవర్షముల్ వెలిమంచుకప్పిన నెత్తైనగిరిరాజి నేనుఁగంటి। నాక్రింద
వి స్తీర్ణమైదీర్ఘమైక్రాలు సరసినొకటిఁగంటిసంతసమున॥

గీ॥ నీలజల 'రోను' నదిదరుల్ నిండఁబారఁ।
గంటిఁగోసినచట్రాతికాలువలను।
విరుగుఁబోదరిండ్లఁదుముకుచునురుకులాడి।
పాఱువాహినిగుణగణధ్వనులువింటి॥౧౦౯॥

క॥ దూరమునరజతశైలము।
తీరునసితకుడ్యసమితిదీపించుపురం।
చారసిచూచితిసితతర।
మైరాజిలునోడచాపలల్లనఁజనఁగఁ॥౧౧౦॥

సీ॥ పిమ్మటఁగనుగొంటిసమ్మదంబుననొకట చిన్నదీవినిదానినెన్నఁద
రమె। కలకలలాడినాకట్టెదుటను గ్రాలి పచ్చికమిసిమిచేఁబ్రబలు
చున్న। యొక్కదీవియఁగంటినొకతూరిఁగనుపించియదియదృశ్యంబయ్యెనంత
నరయఁ। జెరసాలనేలంతచిన్నదిగాఁజోచె వి స్తీర్ణమునదివేడ్క మెరయ॥

గీ॥ దానిపైగొప్పవృక్షముల్దనరుమూడు।
దానిపైఁగొండపయ్యెరుల్దనరవీచె।
దానిచెంతజలంబులుతటుకుతటుకుఁ।
గొట్టుకొనుచును బ్రవహింపనట్టెఁగంటి॥౧౧౧॥

గీ॥ వింతవింతఁగఁగనుపించువివిధవర్ణ।
సౌరభాన్వితకుసుమసంచయములచటఁ।
గోమలంబుగవికసించిగుతుకమెసఁగఁ।
గుచ్ఛములవ్రేలఁగనగొంటిగొట్లకొలది॥౧౧౨॥

క॥ పురిచుట్టుచుట్టితిరిగెడు।
పరిఖోదధినాడుమత్స్యపంజ్ఞులుగముతై।
పరిపరివిధములనీదుచుఁ।
బరమప్రీతింజరింపఁబైపైఁగంటిన్॥౧౧౩॥

గీ॥ కంకమప్పుడువేవీచుగాలికెదురఁ।
బక్షివిక్షేపములఁచూపిపరుపులిడెమె।
నప్పుడదిపరివెత్తెడునంతరయముఁ।
దాల్చియెన్నఁడుఁబోదంచుఁదలచినాఁడ॥౧౧౪॥

క॥ అప్పుడుబాష్పోదకములు।
చిప్పిలిప్రవహించెమనసుచిటచిటలాడెన్।
విప్పకయుండినసంకెలు।
లొప్పుగవాయనుచుమదికినూహకడంగెన్॥౧౧౫॥

గీ॥ ఏనుగ్రమ్మరఁదిగితినిస్వేచ్ఛఁబదప।
నపుడునావాసమందున్నయంధకార।
మొక్కడుగనాదుకనులపైచిక్కనగుచు।

భారమైనాశరీరంబుఁబయినఁబడియె॥౧౧౬॥

గీ॥ ఎవనిరక్షింపమేముయత్నించినామొ।
వానిఁబూడిచిపెట్టంగవైరిజనులు।
నూతనంబుగఁద్రవ్వినగోతిరీతి।
మదికిఁదోఁచెనుజెరసాలమరలదిగఁగ॥౧౧౭॥

గీ॥ గోడపైకెక్కినాయక్షిగోచరంబు।
లైనవివిధవినోదపదార్థసమితి।
గన్నులకుభారభావంబుఁగలుఁగఁజేయ।
నట్టివిశ్రాంతినవసరమయ్యెనవుడు॥౧౧౮॥

XIV ౩౬౫—౩౯౭.

మ॥ నెలలోవర్షములోదినంబులాగనక నే నేమియున్లెక్కలక।
తెలియన్వ్రాసిమెరుంగనిన్నియనుచుందెల్పంగగుర్తేమియుక।
నిలుపన్లేదుమదీయనేత్రయుగళిస్త్రంబునందానిలో।
నలుసుంబాపెదనన్నయాసమదిలోనాకెన్నడున్లేమిచేక॥౧౧౯॥

గీ॥ విధికివేసారివేసారివిసికివిసికిఁ।
గటకటంబడియుండంగఁగాలవశతఁ।
దుదకుఁగొందరుజనులునన్వదిలిపెట్ట।
వచ్చివిడుదలఁజేసిపోవచ్చుననిరి॥౧౨౦॥

గీ॥ ఏలవిడచితిరనినన్నునెవరినడుగ।
లేదుపోవంగనేదారిలేదునాకు।
బంధములనున్నలేకున్నభావమొకటి।
తుదకునిస్పృహాగ్రికొనమదివరించె॥౧౨౧॥

గీ॥ కట్టకడకేగుదెంచినన్గరుణవారు।
విడచిపెట్టిరిబంధాలవిరగఁగొట్టి।
యరయనీమొద్దుకుడ్యమధ్యప్రదేశ।
మాత్రమంబయ్యెస్వీయమైయమరెనాకు॥౧౨౨॥

గీ॥ వారువదిలింపనచటికివచ్చినవుడు।

నాద్వితీయాలయమునుండినన్నుదొలఁగఁ।
జేయవచ్చినవిధమునచిత్తమందుఁ।
దోఁచియొకకొంతసేపునేత్రోటుపడితి॥౧౨౩॥

సీ॥ సాలీళ్ళతోనేనుసఖ్యంబుసేసితి వానిచిక్కులవృత్తివరుసగంటి।
వెన్నెలరాత్రులవేడ్కతోవిహరించు మూషకంబులఁగంటిమోద
మలర। వానికంటెనునాకున్యూనతయేటికి వసతివాడలుమాకువా
వియొకట। ప్రతిజాతికచ్చటఁబ్రభువునైయుండుటఁ జంపగవానిని
శక్తికలదు॥

గీ॥ వినుడుచెప్పెదనదియేమివిస్మయంబొ।
పోరుపోకేమిలేకుండఁబ్రొద్దుప్రొద్దు।
మంచితనమునమిగులనెమ్మదినిఁబ్రతుక।
నేర్చుకొంటిమిపసిబడెనిక్కమరయ॥౧౨౪॥

గీ॥ కాళ్ళఁబిగఁగొట్టినట్టిశృంఖలమునేను।
సహచరత్వంబుఁగంటిమిసాహచర్య।
దైర్ఘ్యమునసుంటనిట్టితాత్పర్యమబ్బె।
విడుదలైనసునిట్టూర్పువిడచికొంటి॥౧౨౫॥

గీ॥ తొల్లిబైరనుకవివరుఁడెల్లకవులు।
ప్రస్తుతింపంగనాంగ్లేయభాషఁగూర్చె।
నిలఁ "జిలాన్ బంది" యనుకథనిప్పుడాంధ్రి।
శయ్యఁశిష్టుజగన్నాథశాస్త్రిగూర్చె॥౧౨౬॥

సర్వంబు నేకాశ్వాసము
సంపూర్ణము.

10048